

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 5, డిసెంబరు 2024 | 8 పేజీలు

ఆదాని గ్రూప్ కంపెనీ అవినీతిపై దర్యాప్తు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర - బద్వేలు : అదానీ గ్రూపు కంపెనీల అవినీతి, తప్పిదాలు, క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని, అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్ హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటులో చర్చ జరపాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం (పిఎఫ్ఎసిపిఎ) ఉపసంహరించాలని, అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగం నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ, జిడిపి తగ్గిపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ నెల 9వ తేదీన దేశ వ్యాప్తంగా 'డిమాండ్స్ డే'గా -2లో

అనుమానాస్పద స్థితిలో ..

ఉపాధ్యాయుడు మృతి

- విద్యార్థులకు దాడి చేయడంతోనే మృతి చెందాడంటున్న స్థానికులు
- ఉపాధ్యాయుని మృతిపై విచారిస్తున్నాం : సీఐ

విశాలాంధ్ర-రాయచోటి/ సుండుపల్లి : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత ఆశయం వైపు నడిపించే ఉపాధ్యాయుడు తరగతి గదిలోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. బుధవారం సాయంత్రం రాయచోటి పట్టణ పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ సంఘటన అన్నమయ్య జిల్లాలో సంచలనం రేకెత్తిస్తోంది. 9వ తరగతి చదువుతున్న విద్యార్థులను ఉపాధ్యా యుడు మందలించడంతో ఆగ్రహం చెందిన ముగ్గురు విద్యార్థులు ఆ ఉపాధ్యాయునిపై దాడి చేయడంతోనే చనిపోయినట్లుగా స్థానికులు చెబుతున్నారు. అయితే ఉపాధ్యాయుడికి గుండెపోటు రావడంతో ఉపాధ్యాయుని చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు మృతి చెందినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెబుతుండటం విశేషం. విషయానికి వస్తే.. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో లెక్కలు టీచరుగా ఏజియాస్(46) పనిచేస్తున్నారు. బుధవారం సాయంత్రం విధులలో భాగంగా 9వ తరగతి గదిలోకి వెళ్లారు. అక్కడ ఏ సంఘటన జరిగిందో తెలియదు కానీ కొద్దిసేపటికి కుర్చీలో కూర్చొని వాంతులు చేసుకున్నట్లు -5లో

రెవెన్యూ సదస్సులను ...

విజయవంతం చేయండి

కలెక్టర్ డా।। శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈ నెల 6వ తేదీ నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేటులోని పిజిఆర్ఎస్ సమావేశ హాలులో రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ఏర్పాట్లపై ఆర్డీవోలు, తాహశీల్దార్లు, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి జనవరి,8వ తేదీ వరకు జరగనున్న రెవెన్యూ సదస్సులలో అర్జీదారుని గౌరవించి కుర్చీలో కూర్చోబెట్టి ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరించాలన్నారు. మనమందరం ప్రభుత్వ ఉద్యోగులం కనుక నిబద్ధతతో ప్రజలకు సేవలను అందించాలన్నారు. రెవిన్యూ సదస్సులలో గ్రామ స్థాయిలో ఉన్న సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలను పూర్తి స్థాయిలో నిబద్ధతతో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ రెండు అంశాలపై రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే ఒకరోజు ముందే సదరు గ్రామానికి వీఆర్ఏ, సర్వేయరు ఇంటింటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యను తెలుసుకొని రెవెన్యూ రికార్డులను తీసుకొని వెళ్లి చూపించి, నిర్ణీత దరఖాస్తు ఫారంను అందచేసి వారితో సదరు -4లో

రూ.4కోట్లతో అభివృద్ధి పనులు

పైపులైన్ల మార్పునకు ప్రాధాన్యత- టవర్ వీధిలో సిమెంటు రోడ్డు, మురుగుకాలువ కలుషిత నీటి సరఫరాకు అడ్డుకట్ట - ఎమ్మెల్యే 'ఆది' చొరవతో నిధులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన ఎర్రగుంట్ల పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు వీలుగా పలు అభివృద్ధి పనులు జరుగనున్నాయి. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న కలుషిత నీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. దొండపాడు రోడ్డు, పోలీసుస్టేషన్, ఏరువాక గంగమ్మ ఆలయం, వినాయకనగర్, శాంతినగర్, పుష్పగిరి మాన్యం ప్రాంతాల్లో పైపులైన్ల లీకేజీ కారణంగా నీరు కలుషితం అయ్యేది. ఆయా ప్రాంతాల్లో పైపులైన్ల మార్పుకు సుమారు రూ. 1.45కోట్లు వెచ్చిస్తున్నారు. అలాగే పెన్నానది నుండి ఎర్రగుంట్ల పట్టణానికి నీటి సరఫరాకు ఉద్దేశించిన ప్రధాన పైపులైన్ పోట్లదుర్తి గ్రామం వద్ద తరచూ మరమ్మత్తులకు గురవుతున్న నేపథ్యంలో ఇక్కడి పైపులైన్ మార్పుకు రూ. 90లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించారు. శ్రీ శ్రీనగర్ వాసుల నీటి అవసరాల రీత్యా జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడామైదానంలో ఒక బోరును ఏర్పాటు చేయాలని సంకల్పించారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి చెత్తను తరలించేందుకు వీలుగా రెండు వాహనాలు, ఒక ట్రాక్టర్, వీధి దీపాల మరమ్మత్తు పనుల వినియోగానికి సంబంధించి -3లో

అక్రమంగా తరలుతున్న..

రేషన్ బియ్యం పట్టివేత

లారీతో సహా 600 బస్తాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశాం: ఎన్ఫోర్స్మెంట్ అధికారి శివకుమార్.

విశాలాంధ్ర - బద్వేలు : మైదుకూరు వయా బద్వేల్ మీదుగా నెల్లూరు కు అక్రమంగా లారీ తో ప్రభుత్వ రేషన్ బియ్యం వెళ్తుండగా లారీ తోపాటు 600 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నామని ఏన్ఫోర్స్మెంట్ డి.టి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప డీఎస్ఓ అందించిన సమాచారం మేరకు అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం మైదుకూరు నుండి నెల్లూరు కు వెళ్తుండగా ఫుడ్ ఇన్స్పెక్టర్ గీత. ప్రసాద్. వీఆర్వోలు జగదీష్. సాంబ. వారితోకలసిపట్టుకున్నామన్నారు. అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని. డ్రైవర్ ఓబులేసును అదుపులోకి తీసుకొని లారీ తోపాటు అందులో ఉన్న 15 లక్షలు విలువైన 600 బస్తాల బియ్యాన్ని సీజ్ చేశామని అన్నారు.

ఏఐటీయూసీలో పలువురు ఉద్యోగులు చేరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) నందు పలు సంఘాల నుండి విద్యుత్ ఉద్యోగులు బుధవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం నందు పెద్ద సంఖ్యలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ.పీ.ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామలింగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగ సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ ఏఐటీయుసి భారత దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘమని ఇది కార్మిక హక్కుల కోసం మరియు స్వాతంత్ర్యం కోసం కార్మిక ఉద్యమాలతో పాటు అనేకమైన టువంటి ప్రజా పోరాటాలను కూడా చేయడం జరిగిందని వారన్నారు. విద్యుత్ రంగంలో దేశవ్యాప్తంగా పాలక పార్టీలు నూతన సంస్కరణ పేరుతో లక్షల కోట్ల రూపాయలు విలువచేసే విద్యుత్ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడం జరుగుతుందని వారి విమర్శించారు. ప్రైవేటీకరణ మూలంగా ఉద్యోగులకు ఎలాంటి నష్టం లేదని అది ప్రజలకు ఎక్కువ స్థాయిలో నష్టాన్ని చేకూరుస్తుంది అని వారు గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్లు, ఉద్యోగుల యొక్క సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పోరాటాలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అదనపుకార్యదర్శి బాదుల్లా, నగర కార్యదర్శి మద్దిలేటి, ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, రామచంద్రారెడ్డి, దస్తగిరి, నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు విశ్వనాథరెడ్డి, నిత్య, నాయకత్వం వహించారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని యల్లాయపల్లి గ్రామ వాస్తవ్యులు సిరిగిరి వెంకటయ్య, గోవిందంపల్లి గ్రామపంచాయతీలోని శంకరాపురం గ్రామ వాస్తవ్యులు జ్యోతి లక్ష్మమ్మ, కోడూరు మండలంలోని ఎస్ ఉప్పరపల్లి గ్రామ వాస్తవ్యులు లక్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మృత దేహాలపై అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటయ్య, లక్ష్మమ్మ, వెంకటసుబ్బారెడ్డి మృతి చెందడం భాదాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతులకు సంతాపం వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, తెలుగు దేశంపార్టీ సీనియర్ నాయకులు కట్టా గుండయ్యనాయుడు, ఎస్ ఉప్పరపల్లి టిడిపి నాయకులు మునిపెంచల్ రెడ్డి, భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య తదితరులు పాల్గొని మృత దేహాలపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.

రేపు ప్రత్యేక విద్యుత్ అదాలత్

– సమస్యల పరిష్కారానికి ఉపయుక్తం

–సద్వినియోగం చేసుకోవాలని అధికారుల మనవి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు పట్టణం తాడిపత్రి రోడ్డులోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో రేపు శుక్రవారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రత్యే విద్యుత్ అదాలత్ కార్యక్రమం జరుగనుందని ఏపీఎస్‌పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్‌కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రియ దర్శన్‌రెడ్డి తెలిపారు. ఎర్రగుంట్ల అర్బన్, రూరల్ ప్రాంతాలతో పాటు వీరపునాయునిపల్లె, కమలాపురం మండలాల విద్యుత్ వినియోగ దారులు తమ విద్యుత్ సమస్యలను ఆ రోజు జరిగే కార్యక్రమంలో పరిష్కరించుకోవాలని వారు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ విద్యుత్ సమస్యలకు పరిష్కారం పొందాలని అధికారులు మనవి చేశారు.

మరమ్మత్తులకు నోచుకోని మున్సిపాలిటీ వాహనాలు

విశాలాంధ్ర – బద్వేలు : బద్వేల్ పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో సక్రమంగా మరమ్మత్తులకు నోచుకోని మున్సిపాలిటీ ట్రాక్టర్లు ఆటోలు దుమ్మును క్లీన్ చేసే వాహనం గత ప్రభుత్వంలో ఈ ఆటోలు బద్వేల్ మున్సిపాలిటీకి 9 వాహనాలు కొనుగోలు చేయడం జరిగింది. అయితే పట్టుమని పది రోజులు కూడా తిప్పకుండా ఆ వాహనాలు పక్కన పెట్టడం జరిగింది ఆ వాహనాలను వినియోగించకపోవడం వలన అవి రిపేర్ అయినా చేయించే అధికారులు బద్వేల్ మున్సిపాలిటీకి కరువైపాయరుమున్సిపాలిటీ ట్రాక్టర్లతో ట్రైలకు పంచరైన పక్కన పడేసే పరిస్థితి మన బద్వేల్ మున్సిపాలిటీలో లేక పోలేదుఅయితే మున్సిపల్ కమిషనర్ ఈ మధ్యకాలంలో ప్రతిరోజు ఉదయం 6 గంటల సమయంలో వార్డులలో పర్యటనలు చేసిన మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సందగా ఉన్నాయి మరేమీ వార్డులలో కాలువలు మురికి గుంతలు రోడ్లపైకి వస్తున్న పట్టించుకోకుండా మున్సి పాలిటీ అధికారులు ఆర్భాటాలకు మాత్రం ముందంజ లో ఉన్నారని ప్రజలు వాపోతున్నారు వాహనాలు తయారు చేపించి వాహనాలు పెంచి వర్కర్ల సంఖ్య పెంచి పనిచేస్తే బద్వేల్ మున్సిపాలిటీ బాగుపడు తుంది తప్ప ఉన్న వాహనాలతో అతి తక్కువగా ఉన్న వర్కర్లతో పని చేస్తే ఏమి చేసినా ఆడికే అవుతుంది తప్ప అంతకుమించి ఎక్కువ కాదని ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి వాహనాలు మరమ్మత్తులు చేయించి, వార్డులలో చెత్త వాహనాలు సకాలంలో చెత్తను సేకరించి శీతాకాలంలో ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని బద్వేల్ పట్టణవాసులు కోరుచున్నారు.

రాములోరి పూర్ణాహుతిలో పాల్గొన్న సుగవాసి

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంచెర్లోపల్లిలో కోదండ రామస్వామి 41 రోజులు పూర్తయి పూర్ణాహుతి సందర్భంగా రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ సుగవాసి సుబ్రహ్మణ్యం కు ఘన స్వాగతం పలికినచెర్లోపల్లిగ్రామస్తులురాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలంలోని చెర్లోపల్లి లోకి ఈ రోజు అనగా బుధవారం నాలుగవ తేదీ కోదండరామ స్వామి 41 రోజులు పూర్తయిన పూర్ణాహుతి సందర్భంగా చెల్లుపల్లి గ్రామస్తులు రాజంపేట నియోజక వర్గం అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి సుబ్రహ్మణ్యం ని మంగళ వాయిద్యాలతో టపాసుల సందడితో ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ చెర్లోపల్లి గ్రామస్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేశారు. చెర్లోపల్లి గ్రామంలో ప్రజల సమస్య కోసం ఎంతవరకైనా పోరాడుతామని అన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రాలతో స్వామివారి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను చేసి ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు క్లాస్ 1 కాంట్రాక్టర్ ఈ రమణ మండల ప్రజా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, శ్రీ కోదండ రామస్వామి ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, మాధవరెడ్డి, హరి రెడ్డి, మనోజ్ రెడ్డి, తులసి రెడ్డి, అభిషేక్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, శేషారెడ్డి, చెన్నారెడ్డి, శ్రావణ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మౌలాలి, తెలుగుదేశం పార్టీ రైతు అధ్యక్షుడు చామ వెంకటసుబ్బారెడ్డి, అధ్యక్షుడు నామాల వెంకటయ్య, వీరాంజనేయరెడ్డి, సాధు శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, మల్లేష్ యాదవ్, పిచయ్యా యాదవ్,రాజారెడ్డి, ప్రతాప్ రెడ్డి,వినోద్ రెడ్డి, బాలకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు, అయ్యవారయ్య, చంద్ర, ఎస్వీ రమణ, జై సింహా రెడ్డి, రమణ, నరసింహులు, లక్ష్మిరెడ్డి, చంద్రపాలెం, చిన్నారి, మధు, ప్రసాద్, నరసింహానాయుడు, శంకర్ దాదా, రాజారెడ్డి, సురేష్, వెంకటసుబ్బయ్య,, శివ, రోశయ్య, ముద్దు కృష్ణారెడ్డి, బాష, మరియు గ్రామ ప్రజలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

...అవినీతిపై దర్యాప్తు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చింది. బుధ వారం బద్వేల్ పట్టణ లోస్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయం జేవీ భవనం నందు మండల కార్యదర్శుల శాఖా కార్యదర్శులు ఏరియా కార్యవర్గ సభ్యుల సమావేశం రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గాలిచంద్ర మాట్లాడుతూ. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టన్ డిస్ట్రిక్ట్ కోర్టులో అదానీపై అవినీతి కేసు నమోదయ్యింది. విద్యుత్ ఒప్పందాల కోసం దాదాపు రూ.2100 కోట్లు మన దేశంలోని 4 రాష్ట్రాలలో అదానీ లంచాలుగా ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. ఇందులో అత్యధికభాగం రూ.1750 కోట్లు మన రాష్ట్రంలోనే గత ప్రభుత్వ హయాంలో ముడుపులుగా ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. ఫలితంగా 25 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయల మేర విద్యుత్ చార్జీల భారం మోపబడుతుంది. పార్టీ జాతీయ సమితి తెలిపిన డిమాండ్స్ తోపాటు మన రాష్ట్రంలో అదానీ అవినీతి కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అదానీతో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దుచేయాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానీని తక్షణమే అరెస్టు చేయాలని, ఈ అవినీతిపర్వంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కూడా డిమాండ్ చేయాలి. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి పి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగ వెంకటరమణ ఇమ్మానుయేల్ విజయమ్మ పెంచలయ్య జాకోబు మండల కార్యదర్శులు ప్రసాద్ శేషారెడ్డి న్యాయ ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు బండి అనిల్. నవీన్. మల్లేష్. పాల్గొన్నారు.

చిన్నచౌక్ సీఐగా బాధ్యతలను చేపట్టిన ఓబులేసు

విశాలాంధ్ర-కడప : కడప చిన్న చౌక్ పోలీస్ సిఐగా ఓబులేసు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కడప జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో సిఐగా విజిలెన్స్ విభాగం లో పని చేశారు. ఈయనను స్టేషన్ లోని ఎస్సై రాజారాజేశ్వర్ రెడ్డి మరియు సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న పూర్వపు సిఐ తేజ మూర్తిని ఉన్నతాధికారులు బదిలీ చేశారు.

రిమ్స్‌లో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కడప : కడపలో ప్రభుత్వ వైద్యశాల రిమ్స్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడపలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.ఎ.సురేఖ, సూపరింటెండెంట్ డా.రమా దేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.రాజు దాసరి తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వైద్య విద్యార్థులు, ఏఆర్టీ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వక్తలు మాట్లాడారు. కడపలోని జిజిహెచ్ రిమ్స్‌లోని ఏఆర్టీ సెంటర్‌లో ఎయిడ్స్‌కు మందులు ఉచితంగా లభిస్తాయన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-సంబేపల్లి : నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంబేపల్లి మండలం, ముద్దినేని వాండ్లపల్లి, నారాయణరెడ్డిపల్లి గ్రామంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఇప్పటికే నీటి సమస్య పరిష్కరించడం జరిగిందని రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో బోరు వేసి మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ముద్దినేనివాండ్ల పల్లెకు చేరుకోగానే ఆ గ్రామ ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-చెన్నూరు : విష ద్రావణం తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసు లు తెలిపిన వివరాల మేరకు ఉప్పర పల్లి గ్రామానికి చెందిన సంగటి ఉమామహేశ్వర్ రెడ్డి (26) విష ద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు కారు డ్రైవర్ గాను, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవా దని పేర్కొన్నారు. రోజువారి వ్యాయామ నడకలో భాగంగా బుధవా రం తెల్లవారు జామున పుష్పగిరి రోడ్డులోని గ్రామ సమీపంలో విష ద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ పురుషోత్తమరాజు తెలి పారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, బాడీని పోస్ట్ మార్టమ్ నిమిత్తం రిమ్స్‌కు తరలిం చారని, ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు.

పంటలకు ఈ క్రాఫ్ బుకింగ్ చేయించుకోవాలి

విశాలాంధ్ర-గాలివీడు: రైతులందరూ వారు సాగుచేసిన ప్రతి పంటకు ఈ క్రాఫ్ట్ బుకింగ్ చేయించు కోవాలని జిల్లా వ్యవసాయ అధికా రి చంద్ర నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పంది కుంట పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి రైతు రబి సీజన్లో సాగుచేసిన ప్రతి పంటకు ఈ క్రాఫ్ట్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.రైతులందరూ వేరుశనగ టమోటా పంటలకు క్రాఫ్ ఇన్సూరెన్స్ డిసెంబర్ 15 తేదీల్లోగా వరి పంటకు డిసెంబర్ 30వ తేదీలోగా గ్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలియజేశారు. వేరుశనగ సాగు రైతులు వ్యవసాయ అధికారులు ఇచ్చే సూచనలు సలహాలతో పాటు మెలుకువలు పాటించినట్లయితే అధిక దిగుబడిని సాధించవచ్చు అని తెలిపారు.ప్రస్తుత నెలకొన్న వాతావరణ పరిస్థి తుల దృష్ట్యా వరి కోతలు చేస్తున్నటువంటి రైతులు కొద్దిరోజులు నిలుపుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడి ఆఫీస్ టెక్నికల్ ఏవో వెంకటమోహన్, లక్కిరెడ్డిపల్లి సహాయ సంచాలకులు జయరాణి,మండల వ్యవసాయ అధికారి గౌతమి, ఏఈఓ అపర్ణ పందికుంట రైతులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

విశాలాంధ్ర-సంబేపల్లి : ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు వరం లాం టిదని రాయ చోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సంబేపల్లి మండలానికి చెందిన పి .శేషాద్రి రెడ్డి కి 31వేల రూపాయల సీఎం రిలీఫ్ అండ్ చెక్కును అంద జేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొం డంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరిం చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుంద న్నారు. ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయనకు ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు.

...అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి) ఓ వాహనాన్ని కొనుగోలు చేయాలని సంకల్పించి ఆ మేరకు రూ. 79లక్షలు ఖర్చు చేస్తున్నారు. పనులకు డిస్ట్రిక్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) నిధులు ఖర్చు చేస్తున్నారు. వీటితో పాటు దశాబ్దాల నుండి అసౌకర్యంగా ఉన్న హచ్ టవర్ వీధిలో సిమెంటు రోడ్డు, మురుగుకాలువల నిర్మాణం పనులకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.45లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఆయా పనులకు సంబంధించి టెండర్లు వారం రోజుల్లో ఖరారు కానున్నాయి. అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు కృషి చేయడంతో పాటు పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు వీలుగా స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి నిత్యం అధికారులకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

లారీ -ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డీ

ఒకరు మృతి, నలుగురు గాయాలు

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండలం భువనగిరి పల్లి ఆర్చి సమీపంలో బుధవారం తెల్లవారుజామున లారీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న సంఘటనలో లారీ డ్రైవర్ మృతిచెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పట్టణ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన లారీ డ్రైవర్ ని, గాయపడిన క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రమాదం జరిగిన సంఘటన తీరును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక నుంచి తిరుపతి వైపు వెళుతున్న లారీ ని తిరు పతి నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టడంతో లారీ డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కొని స్పాట్ లో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికు లు తెలిపారు. అదేవిధగా లారీ క్లీనర్ తో పాటు, క్లీనర్ మరో నలుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాల య్యాయి. దీంతో కడప తిరుపతి ప్రధాన రహదారిలో ట్రాఫిక్ కు కొంతసేపు అంతరాయం కలిగింది. రాజంపేట పట్టణ పోలీసులు జోరు వర్షంలో ట్రాఫిక్ ను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

లయన్స్ క్లబ్ బహుమతులు అందజేత

విశాలాంధ్ర-రాయచోటి: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పట్టణంలోని డైట్ కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి స్వామి ఆర్థిక సాయంతో అందజేయడం జరిగిందని జోన్ ఛైర్మన్ లయన్ షేక్. మహమ్మద్ తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా విద్యాధికారి కె.సుబ్రహ్మణ్యం(ట్రాఫిక్ సిఐ విశ్వ నాథరెడ్డి మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా డైట్ కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం దాత అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి స్వామి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్, డిస్ట్రిక్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర స్వామి, డైట్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, లెక్చరర్స్ శివ భాస్కర్, రెడ్డప్ప రెడ్డి, నాగరాజా, అసదుల్లా, రెడ్డయ్య, జై భరత్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ దాడులకు నిరసనగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర -రాజంపేట: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అత్యా చారాలకు , దాడులకు నిరసనగా బుధవారం రాజంపేట ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విశ్వహిందూ పరిషత్, ఇస్కాన్, ఐక్యవేదిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. మొదటగా ఈ ర్యాలీని రాజంపేట కొత్త బస్టాండు నుంచి ప్రారంభించి కోర్టు, గవర్నమెంట్ హాస్పిటల్, స్టేట్ బ్యాంక్, మార్కెట్, అమ్మవారి శాల, శివాలయం మీదుగా పాత బస్టాండుకు చేరుకున్నారు . పాత బస్టాండ్ కూడలి రోడ్డులో నిలబడి నినాదాలు చేశారు. అనంతరం ఆర్ఎస్ రోడ్డు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాల యంలో కాసేపు ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాజంపేట విశ్వ హిందూ పరిషత్ సభ్యులు శ్రీనివాసులు నాయుడు, ఇస్కాన్ టెంపుల్ సభ్యులు దేవి కృష్ణ లతోపాటు, ఐక్యవేదిక, విశ్వహిందూ పరిషత్ , ఐక్యవేదిక నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

రాపూర్ ఘాట్‌లో కూలిన చెట్లు, కొండ చెరియలు

జెసిబి తో తొలగించి రాకపోకలను పునరుద్ధరించిన గన్నె సుబ్బ నరసయ్య నాయుడు



విశాలాంధ్ర -రాజంపేట: తుఫాన్ కారణంగా రాపూరు నెల్లూరు మార్గంలోని రాపూర్ ఘాట్లో విరిగిపడిన చెట్లు కొండ చెరియలు రహదారిపై అడ్డంగా పడడంతో అర్ధరాత్రి నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. ఫోటోలు సోషల్ మీడియా లో రావడంతో రాజంపేట టిడిపి మండల పార్టీ అధ్యక్షు లు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు స్పందించి తన సొంత జెసిబిలను కొంతమంది మనుషులను అక్కడికి పంపించి రాపూరు ఘాట్ లో అడ్డంగా పడి ఉన్న చెట్లను బండరాలను జెసిబి సహా యంతో తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ సం దర్భంగా గన్నే సుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడుతూ అర్ధరాత్రి రాపూర్ ఘాట్ లో చెట్లు బండ రాళ్లు రోడ్డుకు అడ్డం గా పడి రాకపోకలు నిలిచి పోయి ప్రయాణికులు, వాహ న చోదకులు తీవ్ర ఇబ్బందు లు పడుతుండ డంతో విషయాన్ని గమనించి ఆర్ అండ్ బి అధికా రుల ఆదేశాల మేరకు రోడ్డుకు అడ్డంగా పడివున్న ఉన్న చెట్లను, బండరాలను తన సొంత జెసిబి సహాయంతో తొలగించామని మీడియా కు తెలిపారు. దీంతో ఆర్ అండ్ బి అధికారులు వాహన చోదకులు ప్రయాణికులు రాజంపేట మండల టిడిపి అధ్యక్షులు గన్నేసుబ్బ నర్సయ్య నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు.

ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం

ఎమ్మెల్యే పుత్తా చైతన్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పుష్పగిరి కంటి ఆసుపత్రి నిర్వాహకులు తరచూ ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి పేర్కొన్నారు. కమలాపురం మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామం శ్రీ ఎల్లమ్మతల్లి ఆలయం ప్రాంగణంలో బుధవారం పుష్పగిరి కంటిఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే చైతు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తాయన్నారు. నిర్వాహకులు మరిన్ని శిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను నిర్వాహకులు పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా వైద్య పరీక్షలకు వచ్చిన అవ్వాతాతలను ఎమ్మెల్యే చైతన్యరెడ్డి ఆప్యాయంగా పలుకరిస్తూ యోగ క్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించారు.

12న ఒంటిమిట్ట మండల మీట్

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఈనెల 12వ తేదీ గురువారం 10 గంటల 30 నిమిషాలకు ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిఆర్ఎం ప్రసాద్ తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధు లు అధికారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

గంగమ్మతల్లి ప్రత్యేక పూజలు,హారతలు

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీలో ఎర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి జలాశయం పూర్తిగా నిండి దర్శనమిస్తుండడంతో ముడుంపాడు పంచాయతీలోని గ్రామాల రైతులు అమ్రు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు,హారతులు ఇచ్చి రైతులు హర్షం వ్యక్తం చేశారు. పించా ప్రాజెక్టులో గత ఐదు సంవత్సరాలుగా ఒక చుక్క నీరు లేక రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని సాగు లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రజలు తాగునీరు లేక అనేక గ్రామాలు నీటి అద్దడిని ఐదు సంవత్సరాలుగా అనేక గ్రామాలు తీవ్ర నీటి అద్దడిని చూశారు,ప్రాజెక్టు పనులు పూర్తి కావడంతో కుడి ఎడమ కాలువలకు నీరు ప్రాజెక్టు నిండు కొండల దర్శనమివ్వడం హర్షనీయమని ముడుంపాడు పంచాయతీ లోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



యాచకులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర–రాయచోటి: నిన్న రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో బస్టాండ్,ప్రభుత్వ ఆసుపత్రి, వీరభద్రస్వామి ఆలయము, శ్రీ షిరిడి సాయి మందిరం, రోడ్ల పైన నిద్రిస్తున్న యాచకులకు దుప్పట్లను లయన్ కూన విజయ్ కుమార్ గారి ఆర్థిక సహాయముతో పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పి.శివా రెడ్డి తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయచోటి పట్టణ ఎస్సై అబ్దుల్ జహీర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, ప్రజలకు ఉపయోగ పడే అనేక కార్యక్రమాలు చేస్తున్నారని ఈ రోజు కూడా చాలా తీవ్రత ఎక్కువ ఉన్నందున వాళ్ళ వంతుగా రాయచోటి చుట్టు పక్కల నిద్రిస్తున్న యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసినం దుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం దాత లయన్ కూన విజయ్ కుమార్ మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున నా వంతుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు రాయచోటి చుట్టు పక్కల రోడ్ల పైన నిద్రిస్తున్న యాచకులకు నా వంతుగా దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంటీ కో ఆర్డినేటర్ లయన్ పి.యస్.హరినాథ్ రెడ్డి,జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర,కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్, లయన్ ప్రసాద్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర–కలసపాడు : డిసెంబర్ 4 మండలంలో ఈ నెల 6వ తేదీ శుక్రవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న ట్లు మండల తాసిల్దార్ మధుర వాణి తెలిపారు.6వ తేదీ న మల్లువారి పల్లి, పాత రామా పురం 7వ తేదీన రెడ్డి పల్లె 9వ తేదీన అయ్యవారిపల్లె చెన్నుపల్లె 11వ తేదీ తెల్లపాడు 12న సిద్ధమూర్తి పల్లె 13నకొత్త కోట 16, 17న శంకవరం 18న గంగాయపల్లె 19న పుల్లారెడ్డి పల్లె 20న కొండపేట 21న బ్రాహ్మణ పల్లె 23రాజుపాలెం 24న సింగరాయ పల్లె 26న గోపరంపల్లి 27మామిళ్లపల్లి 28న మహానం ది పల్లె 30న డి తంబళ్లపల్లి 31న కలసపాడు 2025 జనవరి రెండవ తేదీ దూలవారిపల్లె మూడున ఈ తంబళ్ల పల్లె నాలుగున ముసల్ రెడ్డి పల్లె ఆరున పాత రామా పురం ఏడున పెండ్లి మరి లో గ్రామసభలు నిర్వహిస్తు న్నట్లు తాసిల్దార్ మధురవాణి తెలిపారు ఈ రెవెన్యూ సదస్సుల్లో భూములు పరిష్కార కోసం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఘంటసాల పాటలు ఇప్పటికే మరువలేం

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ప్రముఖ గా యకులు స్వర్గీయ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా కడప నగరంలో నెహ్రూ పార్క్ లో ఉన్న ఘంటసాల విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. ఎస్. అమీరబాబు పూలమాలవేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాలను మ రు వా లేమని ఆయన పాడిన పాటలను ఎప్పటికీ మరువలేమ న్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రాయల్ కరీముల్లా, ఇమ్రాన్,చంద్ బాషా, నాసర్, తదితరులు పాల్గొన్నారు

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవచూపాలి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యారంగం లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడప జిల్లా ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి వినతిపత్రం అందించారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీ కొరకు గత ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్‌ను సరిచేసి రీ-నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న 4500కోట్ల రూపాయల ఫీజు బకాయిలను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. వెంటనే డీఎస్సీ షెడ్యూల్‌ను రిలీజ్ చేసి త్వరితగతిన నియమకాలను పూర్తి చేయాలని, జీఓ నెంబర్ 77ను రద్దు చేసి పీజీ చదువుతున్నటువంటి విద్యార్థులకు పూర్తి ఫీజ్ రియంబర్స్‌మెంట్ ఇవ్వాలని, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలను పెంచా లని, మెరుగైన మౌలిక వసతి సదుపాయాలను కల్పిం చేందుకు చర్యలు చేపట్టా లని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వ విద్యాల యాలకు ఉప కులపతులను వెంటనే నియమించాలని, గత ప్రభుత్వం ఇచ్చినటువంటి గ్రూప్-1 నోటిఫికేషన్‌ను కోర్టు తీర్పుకు అనుగుణంగా రద్దు చేయాలని, తల్లికి వందనం పథ కాన్ని వెంటనే అమలు చేయాలి, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకా న్ని వెంటనే అమలులోకి తీసుకురా వాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కన్వీనర్ మోటాకట్ల మాణిక్యరావు, నగర కార్యదర్శి శివ నారాయణ, సోహెల్, నితిన్, స్వరూప్, వెంకటేష్, నరసింహ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

విశాలాంధ్ర–గాలివీడు: రెవెన్యూ సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిం చాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే గాలివీడు మండలంలో రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ను తహసీల్దార్ భాగ్యలత విడుదల చేశారు.. దీని ప్రకారం.. మండల వ్యాప్తంగా డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు సదస్సులు నిర్వహించ నున్నామని,22ఏ, ఫ్రీహోల్డ్, భూ ఆక్రమణలు పలు భూ సమస్యలపై రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బంది ఫిర్యాదులు స్వీకరించనున్నారని తహసీల్దార్ పేర్కొన్నారు. షెడ్యూల్ గ్రామాలు తేదీలు ఇలావున్నాయి. వెలిగళ్ళు 6వ తేదీ, ఆరవీడు 10, తూముకుంట 12, గాలివీడు 1,2 సచివాల యాలు 13,గాలివీడు- 3 సచివాలయం 17, గోరాన్ చెరువు 18, నూలివీడు 19, సి సి పల్లి 21, పూల కుంట, పందికుంట గ్రామాల్లో 24 న,కొర్ల కుంట,తలముడిపి లలో 26న గోపనపల్లి , ప్యారంపల్లి 28, గరుగుపల్లి, గుండ్లచెరువు లలో జనవరి 3న ఎగువ గొట్టి వీడు గ్రామంలో జనవరి 7న ఆయా గ్రామాల్లో కేటాయించిన తేదీలు సమయంలో లో రెవెన్యూ సదస్సులు. నిర్వహించనడునీ భూ సమస్యలు వున్న వారు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో డీటి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు కళాకారుల ఘననివాళులు

విశాలాంధ్ర–రాయచోటి : రాయచోటిలోని జగదాంబ సెంటర్ నందు బుధవారం శ్రీ వెంకటేశ్వర కళామండలి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు రంగస్థల కళాకారుడు తుమ్మల హరినాథ్ గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వర రావు 102 జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఘంటసాల జయంతి సందర్భంగా కళాకారులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఘంటసాల గానం చేసిన పాటలను ఆలపించారు.ఈ సంద ర్భంగా తుమ్మల హరినాథ్ మాట్లాడుతూ ఘంటసాల చివరి శ్వాస వరకు తిరుమల శ్రీవారి సేవలో తరించిన మహా భక్తుడు ఘంటసాల అని కొనియా డారు. భగవద్గీత ఆలపించి ప్రతి ఒక్కరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఆయనను స్మరించుకోవడం మన అందరి అదృష్టం అన్నారు. తెలుగు ఖ్యాతిని ఆయన సుమధుర గానంతో దశ దిశల విస్తరింపజేసిన వ్యక్తి ఘంటసాలని కీర్తించారు. చివరి రోజుల్లో ఆరోగ్యం సహకరించకపోయినా కూడా భగవద్గీత ను ఆలపించి చరిత్రలో ఆయన పేరుని సుస్థిరం చేసుకున్నాడని చెప్పారు. కార్యక్రమంలో గాయకులు చంద్రయ్య, కృష్ణయ్య, తపలిస్ట్ రామాంజనేయు లు, రాంబాబు, శ్రీరాములు, భాస్కర్ రెడ్డి రాజశేఖర్, రామచంద్ర, కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

.. విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి) రికార్డులలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలు లేవని వారితో ధ్రువీకరించుకొని సమస్య లేదని రాత మూలకంగా నిర్ధారణతో సంతకం చేయించు కోవాలన్నారు. అలాగే రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేసి వారి సమస్యను అర్జీ రూపంలో ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా వచ్చిన అర్జీదారున్ని నిలబెట్టకుండా కుర్చీలో గౌరవంగా కూర్చోబెట్టి, ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరించి సమస్యను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్జీదారుని అర్జీని పరిష్కరించే బాధ్యత మనదేనని అన్నారు. రెవెన్యూ సదస్సుల కార్యక్రమం అనంతరం మరుసటి రోజు అర్జీదారుని ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకోవాలని, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలని అర్జీదారులతో సెల్ఫీ ఫోటో తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఆర్వోలు,పాల్గొన్నారు.

ఎస్సార్ఐటి విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని లింగాపురం గ్రామంలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో బెంగుళూరుకి చెందిన ప్రముఖ కంపెనీ టీఓటీఎఫ్‌డి ప్రైవేట్ లిమిటెడ్ వారు బుధవారం నాడు బి.టెక్ అన్ని బ్రాంచులకు సంబంధించిన ఫైనలియర్ విద్యార్థులకు జావా ఫుల్ స్టాక్ డెవలపర్ ట్రైనీ ఉద్యోగాల కొరకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో కళాశాల విద్యార్థులు షేక్ బాసిద్ అహమ్మద్ (సియస్ఈ), బండి సురేష్(ఈసీఈ), అల్లే నిఖిత(ఈఈఈ) లను ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. కంపెనీ ఎండి అండ్ సీఈఓ రమేష్ లారా, హెచ్ఆర్ సయ్యద్ తాహీర్ అర్పాత్ సమక్షంలో ఎంపికైన వారికి ఏడాదికి 4.6లక్షల వేతనం ఇవ్వబడుతుందని టి.పి.ఓ సునీల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మెన్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ. వెంకటేశ్వర్ రెడ్డి, హెచ్.ఓ.డిలు అభినందించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర–రామాపురం : రాయచోటి లక్కిరెడ్డిపల్లి రహదారిలో గత నెల లో టీవీఎస్‌లో పోతుండగా కుమ్మరపల్లి సమీపంలోని ఉయ్యాలకుంట దగ్గర రెండు స్కూటర్లు ఢీకొన్న ఘటనలో మహబూబ్ బాషా అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన వ్యక్తిని కడప రిమ్స్ కు తరలించారు అక్కడ మెరుగైన చికిత్స కై తిరుపతి రమాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు.

6 నుండి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర–రామాపురం : మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో డిసెంబర్ 6 నుండి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆరవ తేదీ గోపిగుడిపల్లి 10తేదీ రాచపల్లి 13 నల్లగుట్టపల్లి 17 సరస్వతి పల్లె 21 పొత్తకూరు పల్లె 24 కల్పనాల చెరువు 27 నీలకంఠరావుపేట2025 జనవరి 2 వ తేదీ బండపల్లి 4 తేదీ హసనాపురం 7తేదీ సుద్దమల్ల 8వ తేదీ చిట్లూరు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

షోకాస్ నోటీసులు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప జిల్లాలో యు డైస్ (2024 -25) కు సంబం ధించి విద్యార్థుల జనరల్ ప్రొఫైల్ పెండింగ్ 829 పాఠశాలలో 3080 మంది విద్యార్థులు వివరా లు పెండింగ్లో ఉన్నాయని ఏకపక్షంగా కడప జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి 829 పాఠశాల ప్రధానోపాధ్యాయులకు షోకాస్ నోటీస్ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని, వెంటనే భేషరతుగా ఉపసంహం చు కోవాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE AT: MALUR.
O.S. 212/2017
PLAINTIFF/S:-1. Smt. Nagarathna & others W/o. Raju, D/o. Siddanallappa, Aged about 45 years, R/o. Anekal Taluk, Kasaba Hobli, Karaklaghatta. V/s
DEFENDANT/S:-1. Smt. Gullamma and others W/o. Late. Thimmarayappa, Aged about 75 years, R/o. Sonnur Village, Lakkur Hobli, Malur Taluk
Notice by way of PAPER PUBLICATION to the following person
DEFENDANTS No. 26
26.Smt.Y.Lalithamma, W/o. Late. Y. Devendranatha Reddy, Aged about 70 yrs, R/o. Suddapalli Village, Peddamudiam Mandal, Kadapa District, Andhra Pradesh.
COURT NOTICE
Whereas the Plaintiffs have filed the above suit against you and other defendants for Partition & separate possession and such other reliefs in respect of suit schedule property i.e., all that piece and parcel of the agricultural property bearing Sy. No. 20/1 measuring 1.03 Guntas situated at Sonnur Village, Lakkur Hobli, Malur Taluk bounded on East by:Land belonging to Venkataramanappa, West by:Land belonging to Gulle Nagappa, North by:Land belonging to Jayamma & Chikka Thayappa, and South by: Land belonging to S.M. Beerappa's Land, and the Notices were sent to you but they were not served. Hence this Notice/Summons is published intimating you to appear in the court in person or through an Advocate on 20/01/2025 at 11.00 AM, failing which the case will be proceeded in your absence.
Given under my hand & seal of the court on. this day 03/12/2024
By Order of the Court
Sd/- Chief Ministerial Officer
Senior Civil Judge Court, Malur.
Sri. H. V. Ramesh, Advocate,
'TDS Buildings', 1st Floor, Near Bus Stand, Malur.

నదుల అనుసంధానం చేస్తేనే సీమకు మనుగడ

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమ మనుగడ కొనసాగాలంటే నదుల అనుసంధానం చేయాలని సామాజిక విశ్లేషకులు సదా ఓబులరెడ్డి వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ రాయలసీమ పశ్చిమ ప్రాంతంలోని కృష్ణా, తుంగభద్రలతో వేదవతి, పెన్నా, చిత్రావతి, పాపాఘ్ని తదితర నదులను అనుసంధానం చేయడానికి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ పెద్ద రాష్ట్రంగా ఉంటే మన ఉనికికే ప్రమాదం అని గ్రహించి అన్యాయముగా, అడ్డగోలుగా 2014లో తెలంగాణ రాష్ట్ర విభజన చేసే ప్రయత్నం కాంగ్రెస్‌పార్టీ చేసిందన్నారు. విభజనకు ముందు యుపిఏ ప్రభుత్వం నియమించిన శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన నివేదికలో మన రాయలసీమ ప్రాంతం అన్ని రంగాలలో ఎంతెంత వెనుకబడి ఉందో గణాంకాలతో సహా వివరించింది కానీ యుపిఏ గవర్నమెంట్ విభజన చట్టం తయారు చేసేటప్పుడు కూడా కర్ణాటక రాష్ట్రంలో అధికారములో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతో సంప్రదించి తుంగభద్ర సమాంతర కాలువ,, ఆల మట్టి నుండి బుక్కపట్నం లింక్ వరద కాలువలను మరియు గుండ్రేవుల, సిద్ధేశ్వరం-అలుగు ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా విభజన చట్టంలో చేర్చి ఉంటే గ్రావిటీతో మన రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలమయ్యేదన్నారు. విభజన చట్టంలో పై ప్రాజెక్టులను నిర్లక్ష్యముగా చేర్చకపోవడంతో పూడికతో నష్టపోతూనే ఉన్న 135టీ ఎమ్ సీ ల నికర జలాలను దక్కించుకోవడానికి కూడా ఇప్పటి వరకు 11సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం గానీ ప్రయత్నం చేయడం లేదన్నారు. ఈ విధంగా అందరూ కలిసి మన రాయలసీమ ప్రాంతాన్ని ఎడారిని చేసే ప్రయత్నం చేస్తే , ఎన్ డి ఏ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి రాజకీయ లబ్ధి కోసం తప్పుడు నీటి లెక్కలను ఆధారంగా చూపిన కర్ణాటక రాష్ట్రానికి అప్పర్ భద్ర ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టును నిర్మిస్తోందని, దీని వల్ల తుంగభద్ర డ్యామ్ లోకి భవిష్యత్తులో వరద నీరు రాకుండ చేసి మన రాయలసీమ ప్రాంతాన్ని శాశ్వతముగా ఎడారిగా మారే అవకాశం ఉందన్నారు.

రాయలసీమ ప్రాంతం విషయములో చేతులు కాలాక ఆకులను పట్టుకున్నట్లు అన్న చందంగా ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉన్న తుంగభద్ర డ్యామ్,శ్రీ శైలం డ్యామ్ లలో పూడిక వలన ప్రతి గుడ్ ఇయర్ లో వచ్చే వరద నీళ్లు పొంగి పొర్లిపోతూ వృధాగా సముద్రము పాలవుతూనే ఉన్నాయన్నారు. మన నీళ్లు మన రాయలసీమ ప్రాంతానికి దక్కాలంటే కచ్చితంగా నదుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని, అందుకు కాంగ్రెస్‌పార్టీ జాతీయస్థాయిలో పోరాటాలు చేయాలని ఆయన కోరారు.

పిల్లలను తల్లిచెంతకు చేర్చిన సబ్ కలెక్టర్

నైదియాదేవిని అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలో తల్లి దగ్గర నుంచి దూరం చేసిన పిల్లలను తిరిగి తల్లి దగ్గరకు చేర్చిన సంఘటనలో రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి చేసిన కృషిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేకంగా అభినందించారు. రాజంపేట కు చెందిన నజ్మా, ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన పిల్లలను వారి తండ్రి తనకు తెలియకుండా పాఠశాల నుంచి తీసుకెళ్లి పోయాడని నిస్సహాయ స్థితిలో ఉన్నానని సహాయం చేయవలసిందిగా సబ్ కలెక్టర్ నైదియా దేవికి ఆవేదనతో విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్, పిడి ఐసిడిఎస్, సిడిపిఓ, పోలీసు సిబ్బందితో ప్రత్యేక టీం ను ఏర్పాటు చేశారు. ఈ బృందం బెంగుళూరు వెళ్లి పిల్లలను తీసుకువచ్చి పిల్లల తల్లికి డిసెంబర్ 4న అప్ప గించారు. ఎంతో చాకచక్యంగా పిల్లలను తల్లి దగ్గరకు చేర్చిన బృంద సభ్యులు... వై హరినాథ్ (కానిస్టేబుల్), రమణ (కానిస్టేబుల్), సాదిక్ నిసా (వన్ స్టాప్ సెంట ర్, రాయచోటి), శైలజ (సోషల్ వర్కర్, జిల్లా పిల్లల రక్షణ యూనిట్, రాయచోటి) లను రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి అభినందించారు. వెంటనే చర్యలు చేపట్టి పిల్లలను తల్లి దగ్గరికి చేర్చిన రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవికి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు.

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

విశాలంధ్ర-సంబేపల్లి : మద్యం తాగద్దని చెప్పడంతో యువ కుడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని రౌతు కుంట గ్రామం బాటవారి పల్లెకు చెందిన రాయదుర్గం రామానుజులు ను మద్యం తాగద్దని తండ్రి భార్య చెప్పడంతో మనస్తాపా ని గురి మంగళ వారం రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లి నట్లు తెలిపారు రోజు ఉదయం కుటుంబ సభ్యులు వారి మామిడి తోట వద్దకు వెళ్లి వెతకగా అక్కడ చెట్టుకు వేలాడుతున్నట్లు కనిపించా డు ఈ విషయం స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచా రం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి ఆత్మహత్య కారణాలను అడిగి తెలుసుకున్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.

... ఉపాధ్యాయుడు మృతి

(మొదటి పేజీ తరువాయి) తోటి ఉపాధ్యాయులు గుర్తించారు. వెంటనే గుండెపోటు వచ్చినట్లుగా గుర్తించి ప్రథమ చికిత్సగా టాబ్లెట్ అందించి ఉపాధ్యాయుడు ఏజియాసను సమీపంలోనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆ ఉపాధ్యాయుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు ప్రధానోపాధ్యా యులు షబ్బీర్ అహ్మద్ తెలిపారు. విద్యార్థులు దాడి చేయడంతోనే ఉపాధ్యాయుడు మృతి చెందారని స్థానికులతో పాటు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది..

విచారణ చేస్తున్నాం- సిఐ: ఈ సంఘటనపై రాయచోటి అర్బన్ సీఐ చంద్రశేఖర్ ను వివరణ కోరగా ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందినట్లు ప్రధానోపాధ్యాయుడు షబ్బీర్ ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదు మేరకు గురువారం పాఠశాల కు వెళ్లి అన్ని కోణాలలో విచారణ చేస్తామని సీఐ చెప్పారు.

మృతి పట్ల విచారణ చేయాలి: ఉపాధ్యాయుడు ఏజియాస్ మృతి పట్ల విచారణ చేసి యదార్థ సంఘటనను వెలుగులోకి తేవాలని తోటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. తరగతి గదిలో ఉన్న ఉపాధ్యాయుని కళ్లద్దాలు పగిలిపోవడంతో పాటు, ముఖం పైన గాయాలు ఉన్నాయని ఉపాధ్యాయులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు ఈ సంఘటనపై క్షుణ్ణంగా విచారణ చేసి ఇలాంటి సంఘటనలు మరో మారు పునరావృతం కాకూడదని వారు కోరుతున్నారు.

రేకులకుంటలో ప్రారంభమైన రోడ్డు పనులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీలో కొన్నేళ్లుగా రోడ్డుకు నోచుకోని చీకటివారిపల్లె, బాదాయ పల్లె గ్రామాలకు రోడ్డు లేక గ్రామస్తులు అవస్థలు పడుతుండడం తో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో ఈ రెండు గ్రామాలకు బీటీ రోడ్డు కోటి 20 లక్షల రూపాయలతో పనులను ప్రారంభించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ గ్రామ స్థానిక నాయకులు చంద్ర ఓబుల నాయుడు, మల్లారెడ్డి మరో కొంతమంది కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలం రేకలకుంట పంచాయతీలో చీకటివారిపల్లె, బాదాయపల్లె గ్రామాలకు రోడ్డు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందుల గురవుతుండడంతో రాకపోకలు కూడా కష్టంగా ఉండడం గమనించిన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆయన చొరవతో గ్రామాలకు మోక్షం వచ్చిందని గ్రామస్తుల హర్షం వ్యక్తం చేశారు. వర్షాలతో గ్రామాలకు రాకపోకలు లేకపోవడం చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్న వృద్ధులు వికలాంగులు ఇళ్లకే పరిమితంగా ఉండేవారని ఎన్నికల ముందు మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తన ఎన్నికల ఇచ్చిన హామీలను నెరవేర్చి బంపర్ మెజార్టీతో గెలిచిన నాయకుని వెంట రేకలకుంట ప్రజలను ఉంటారని గ్రామస్తులు పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డుకు కృషి చేసిన ప్రతి నాయకునికి కార్యకర్తకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వెంకటయ్య, నారాయణ, సుబ్బారాయుడు, శివ, తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మహర్ధశ

- మంత్రి 416.96లక్షల నిధులు మంజూరు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి నియోజక వర్గంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మహర్ధశ ప్రారంభమైం ది. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డి చొరవతో రూ.416.96 లక్షల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భవనాలలోని వసతి గృహాల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారు. సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను అసలు పట్టించుకున్న పాపాన పోలేదు. వసతి గృహాలలో పరిస్థితిలు అధ్వాన్నంగా తయార య్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాయ చోటి నియోజకవర్గంలోని వసతి గృహాల పరిస్థితులను, వసతుల లేమిని చూసి వాటిని అభివృద్ధి చేయాలన్న సత్సంకల్పంతో ఈ విషయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాలవీరాంజనేయ స్వామి దృష్టికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీసుకు వెళ్ళారు. ఈ మేరకు రాయచోటి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ భవనాలలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఉన్న పరిస్థితులను చక్కదిద్దేందుకు రూ.416.96 లక్షల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణం స్పందించి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రికి, చొరవ చూపిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని జీకే రాచపల్లి, రాయ చోటి లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం, గాలివీడు, నీలకంఠ రావుపేట, సంబేపల్లి తదితర వసతి గృహాలలోని పరిస్థితులను చక్కదిద్దడం జరుగుతుందని మంత్రివర్యు లు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని కేజీబీవీల అభివృద్ధికి రూ.2.52 కోట్ల నిధులు మంజూరు అయి నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి, జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ మంగళవారం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మాటలు తప్ప సంక్షేమాన్ని గాలికి వదిలేశారు. కేజీబీవీ పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొన్నాయి. కంప్యూ టర్, లైబ్రరీ, ఆర్ట్ క్రాఫ్ట్ రూములు లేక విద్యార్థులు చదువుకోవడానికి సరైన పరిస్థితులు లేవు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న పిదప నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలలో పర్యటిం చిన సమయంలో ఈ విషయాన్ని మంత్రివర్యులు పరిశీ లించారు. పరిస్థితులను చక్కదిద్దేందుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు జిల్లా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి చొరవతో రాయచోటి నియోజకవర్గంలోని 6 కేజీబీవీ పాఠశాలల్లో 11 పనులకు గాను రూ. 2.52 కోట్ల నిధులను ప్రభు త్వం మంజూరు చేయడం జరిగింది. ఈ నిధులతో రాయచోటి, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం, గాలివీడు, సంబేపల్లి మండలాలలోని కేజీబీవీలలో కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, ఆర్ట్ క్రాఫ్ట్ రూములు, మేజర్, మైనర్ మరమ్మత్తులు, ప్రహరీ గోడల పనులను చేపట్టడం జరుగుతుందని మంత్రివర్యులుపేర్కొన్నారు.

గండికోట పర్యాటక అభివృద్ధికి అడుగులు..!

కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రపంచ పర్యాటక మ్యాపులో ప్రత్యేక స్థానాన్ని సంపా దించుకున్న గండికోట పర్యాటక ప్రాంత అభివృద్ధికి.. ప్రణాళికలు రూపొందిస్తున్నా మని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. జిల్లా పర్యాటక శాఖ అధికారి సురేష్ కుమార్, సంబంధిత ప్రాజెక్టు ఏజెన్సీతో కలిసి గండికోట పర్యాటక అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం" భవిష్యత్తులో ప్రపంచ పర్యాటక రంగాన్ని శాసిస్తుందని తెలిపారు. ఆ దిశగా ఇప్పటికే గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం జరుగుతోం దన్నారు. గండికోట యొక్క వారసత్వం, సంస్కృతి ప్రతిబింబించే విధముగా ప్రత్యేక మైన, సృజనాత్మకమైన నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. పర్యాటకం అనేది.. ప్రజలకు వినోదంతో పాటు.. వారి భద్రత, సౌకర్యాల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతు న్నామన్నారు. ఇప్పటికే పోలీసు భద్రతలో భాగంగా 24/7 అందుబాటులో ఉన్న ఒక ఔట్ పోస్టు నిర్వహణలో ఉందన్నారు. పోలీసు, రెవెన్యూ, టూరిజం శాఖల సమన్వ యంతో.. పర్యాటక కేంద్రంలో పర్యాటకుల కు సంతృప్తి కరమైన ఏర్పాట్లను కల్పిస్తున్నా మన్నారు. అనంతరం.. గండికోట పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టు రిపోర్టుకు సంబంధించిన వివరాలను.. పిపిటి ద్వారా కలెక్టర్ పరిశీలించి.. టూరిజం శాఖ అధికారికి పలు సూచనలు ఇచ్చారు.



జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరించిన విజయ భాస్కర్ చౌదరి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, మదనపల్లె నందు అశ్వ 2025 - జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ పోస్టర్ ను మరియు ప్రమోషనల్ రీల్‌ను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్ విజయ భాస్కర్ చౌదరి ఆవిష్కరించారు. ప్రతి ఏటా కళాశాలలో నిర్వహించే ఈ ఫెస్ట్ లో విద్యార్థులకు వివిధ పోటీలను టెక్నికల్, కల్చరల్, స్పోర్ట్స్ విభాగాలలో నిర్వహిస్తామని, 2025 సంవత్సరము ఫిబ్రవరి 21 మరియు 22 వ తేదీలలో రెండు రోజుల పాటు ఈ పోటీలను నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఇందులో జాతీయ స్థాయిలో ఇంజ నీరింగ్, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని, వివరాలు కళాశాల అశ్వ వెబ్ సైట్ %www.ashv2k.in% లేదా %www.mits.ac.in% లో పొందుపరిచామని ఆయన అన్నారు. ఈ వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ వివరాలు మరియు పోటీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని, డిసెంబర్ 06 అనగా శుక్రవారము నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా సినీ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అలరిస్తారని, ఈ సారి కూడా సినీ తారలు పాల్గొంటారు అని ఆయన అన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్ కళాశాల అశ్వ 2025 కన్వీనర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కమాల్ బాషా, కో కన్వీనర్ ప్రదీప్ కుమార్ స్టూడెంట్ కో ఆర్డినేటర్స్ జగన్ మోహన్ రెడ్డి, సుశాంత్, పవన్, వంశీధర్ రెడ్డి, హారిక, హర్షిత లు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ను కలసిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర- పీలేరు : అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు,సత్యాల రామకృష్ణలు బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్క రించి బొకే ఇచ్చారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో తమకి చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడంతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాలకుంట శ్రీనివాసులుకు, సత్యాల రామకృష్ణకు శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కమిటీ సభ్యులు ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పని చేసి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ప్రజల పట్ల వివక్షత మరియు అట్రాసిటీ నివారణ కొరకు పనిచేయాలని సూచించారు.

పంట దశను బట్టి పురుగుమందులు వాడాలి

విశాలాంధ్ర - వల్లూరు : మండలంలో సాగుచేసిన మినుము పంట దశను బట్టి పురుగు మందులు వాడాలని కెవికె కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ వీరయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గోటూరు రైతులు సాగు చేస్తున్న మినుము పంటను కమలాపురం వ్యవసాయ సహాయకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారులు సాయి జ్యోతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంట లో వైరస్ తెగులు అధికంగా వ్యాప్తి చెందిందని, పంట దశను బట్టి రసం పీల్చే పురుగుల ఉధృతిని నివారించడానికి ఈ మీడ క్లోప్రిడ్ 0.4 ఎమ్మెల్ ఒక లీటరు నీటికి మరియు13.0.45 10 గ్రామ్ ఒక లీటరు నీటికి పిచికారి చేయాలని తెలిపారు. బూడిద తెగులు ఆకు మచ్చ తెగులు ఉధృతిని బట్టి హెక్సా కేనజోల్ 2 ఎమ్మెల్ మరియు13.0.45 , 10 గ్రామ్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.

తహశీల్దార్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు చెప్పాలి

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లె: గత వారం రోజులుగా మదనపల్లి మండల తహశీల్దార్ పై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు చెప్పాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. లంచగొండి తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని, మండలంలో భూ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలు పరిష్కారం చేయాలని సమస్య బట్టి లంచాలు అడుగుతున్నా మదనపల్లి తహశీల్దార్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు . మాజీ ఎమ్మెల్సీ నే స్వయంగా తన భూమి ముటేషన్ చేయడానికి లక్ష రూపాయలు లంచం అడిగిందని ఆరోపణలు చేస్తున్నా జిల్లా కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోలేదే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు . అవినీతి తహశీల్దార్ పై శాఖ పరమైన చర్యలు తీసుకునేంతవరకు ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు అలాగే మదనపల్లి మండలం చిన్న తిప్పసముద్రం గ్రామంలోని చెంచులక్ష్మి యానాది కాలనీ 2010 సంవత్సరంలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి ఇంటి స్థలాలకు ఇవ్వడం జరిగిందని వాటిని కొంతమంది అగ్రవర్ణాల వారు ఆక్రమించుకొని అన్యాక్రాంతం చేశారని వాటిని సర్వే చేసి హద్దులు చూపమని ఆఫీసుల చుట్టూ గత నాలుగు నెలలుగా తిరుగుతున్న రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోలేదని మదనపల్లి మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ధనవంతులకు రాజకీయ నాయకులకు అనుకూలంగా ఎమ్మార్వో పని చేస్తున్నారని ఎస్టీలు ఎస్సీలు పేదల సమస్యలపై పనిచేయడం లేదని వారు తెలిపారు పేదల సమస్యలు పరిష్కరించుకుంటే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు అలాగే పేదల సమస్యలు పట్టనట్టు వివరిస్తున్న కిందిస్థాయి రెవెన్యూ అధికారులు పనిచేసేటట్టు ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మురళి,ముణి కాటయ్య,నీలావతి,నిర్మల, గోపాల్, మల్లి ఖార్జున, వెంకటేష్, కుమారి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

లంచాలు తీసుకోకుండా నిజాయితీగా విధులు నిర్వహిస్తాం :తాను, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించిన ఈఓ

విశాలాంధ్ర- పీలేరు : లంచాలు తీసుకోకుండా నిజాయితీగా విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందిస్తామని పీలేరు పంచాయతీ గ్రేడ్ -1 అధికారి గురుంమోహన్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో లంచాలు తీసుకోము అని ప్రత్యేక బోర్డు పెట్టారు. ఈ సందర్భంగా ఈఓ గురుంమోహన్ మాట్లాడుతూ గతంలో పంచాయతీ కార్యాలయంలో ఏ అవినీతి జరిగిందో, తమకు తెలియదని, పంచాయతీ ఈఓ గా భాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, తమ సిబ్బంది ఎటువంటి లంచాలు తీసుకోకూడదని తాము గట్టిగ అల్టిమేటం చేశామని తెలిపారు.అవినీతి రహిత కార్యాలయంగా తీర్చిదిద్దేడమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. దింతో పీలేరు పట్టణ ప్రజలు, ప్రముఖులు ఈఓ గురుంమోహన్ కు ప్రశంసలు కురిపించారు.

విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలి

అదనపు తరగతుల కాలనిర్ణయ పట్టిక హేతుబద్ధంగా లేదు.
ఉపాధ్యాయుల సెలవులపై ఆంక్షలు తగదు.
ఆదివారాలు,పండుగ దినాల్లో తరగతులు నిర్వహించడం సబబు కాదు.
పిల్లలను, ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురిచేయరాదు.
యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సదాశివారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు :విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలని అదనపు తరగతుల కాలనిర్ణయ పట్టిక హేతుబద్ధంగా లేదని, ఉపాధ్యాయుల సెలవులపై ఆంక్షలు తగదని యు టియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సదాశివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు, ఈ ప్రభుత్వ పాలనకు పెద్దగా తేడా లేదనే విధంగా విద్యాశాఖ అధికారులు నిర్ణయాలు ఉంటున్నాయి. పాఠశాలలో పనివేళలో పెంపు, 10 శాతానికి మించి ఉపాధ్యాయులు సెలవు పెట్టరాదనే ఆంక్షలు, పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధత పేరుతో విడుదల చేసిన 100 రోజుల ప్రణాళిక, విద్యార్థుల వివరాలు అపార్‌లో నమోదు,ఇలా ప్రతి ఒక్క నిర్ణయము అసంబద్ధంగానే ఉంటు న్నాయి. పై ఉత్తర్వులు పరిశీలించినప్పుడు ఉపాధ్యాయ సంఘ నాయకులతో గాని ఉపాధ్యాయుల అభిప్రాయాన్ని తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఒంటెత్తు పోకడతోనిర్ణయాలు తీసుకుంటున్నారు. అవి గ్రామీణ ప్రాంతాల్లో ఆచరణకు అసాధ్యంగా ఉన్నాయని పేర్కొన్నారు ముఖ్యంగా మండలాల్లో 10 శాతం మించి ఉపాధ్యాయులు సెలవు పెట్టరాదని మండల విద్యాశాఖ అధికారులు అత్యవసర సంద ర్భాల్లో కూడా సెలవు మంజూరు చేయడం లేదు. అనారోగ్యం బారిన పడిన వారికి సైతం సెలవులు మంజూరు చేయక పోవడంతో ఉపాధ్యాయులు ఆందోళనకు గురి అవుతున్నారు. ఉన్నాయి కదా విద్యార్థుల అపార్ నమోదులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పదో తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక అంటూ ఆదివారాలు, పండుగ దినాలు సైతం పని చేయాలంటూ ఇచ్చిన ఉత్తర్వుల పట్ల ఉపాధ్యా యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ అసంబద్ధ నిర్ణ యాలు రద్దు చేయాలనే డిమాండుతో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్రమంతా నిరసన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించింది. తమ విజ్ఞప్తిని పరిశీలించి విద్యాశాఖ నిర్ణయాలను పునః సమీక్షించాలని, ఒత్తిడి లేని వాతావరణంలో ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకై పాటుపడేలా అధికారుల నిర్ణయాలు ఉండాలని కోరుతున్నాము. సమీక్షించని పక్షంలో మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలియజేస్తూ మండల విద్యాశాఖ అధికారి, ఎర్రవారిపాలెం వారికి వినతి పత్ర%శీ% యు టియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సదాశివారెడ్డి ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు శివారెడ్డి, అక్రమ భాష, సుధాకర్, విశ్వనాథరెడ్డి, వేణుగోపాల్ కృష్ణమూర్తి మున్రెడ్డి అంజిరెడ్డి శ్రీనివాసులు రమణయ్య నాగసుబ్బయ్య పాల్గొన్నారు.

భారీగా కురిసిన వర్షాలు.. నీట మునిగిన మినుము,వరి

పంట నష్టంపై అంచనా వేస్తున్న వ్యవసాయశాఖ అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-కలసపాడు : మండలంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మినుము వరి పంటలు బాగా దెబ్బతిన్నాయి.ఈ వర్షాలు వలన చెన్నుపల్లి గ్రామం సరి హద్దు నుండి రాచెరువులోకి కలిసే వాగు ఉద్రుత్వంగా నీరు ప్రవహించడంతో ఆ నీరు పొలాల లోనికి రావడం వలన దిగువలో సాగులో ఉన్నటువంటి వరి, మినుము పంటలు నీట మునిగాయి.దీంతో చేతికి వచ్చిన పంట కళ్లెదుటే నీటిలో మునిగి పోడంతో రైతులు తీవ్రంగా నష్ట పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు ఇప్పటికే మండలం వ్యవసాయ శాఖ అధికారి షరీఫ్ బుదవారం ఉదయం చెన్నుపల్లె,గోపవరం గ్రామాలలో నీటిలో మునిగిన పంటలును పరిశీలించారు.ఈ సందర్భంగా 60 ఎకరాలు వరి,మరియు 50 ఎకరాలు మినుము పంట నీట మునిగి నష్టం జరిగినట్లు ఆయన నిర్ధారణ చేసారు.ఈ ప్రాథమిక అంచనా నివేదికను ఉన్నత అధికారులకు పంపించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.నీట మునిగి దెబ్బ తిన్నా పంటలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రీమియంను చెల్లించుకోవాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రబీలో సాగుచేయబోతున్న వరి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రీమియంను చెల్లించుకోవాలని మండల వ్యవసాయాధికారి యం. చంద్ర శేఖర్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం స్థానిక సున్నపురాళ్లపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి, గ్రామంలో రైతులు సాగుచేసిన వరి పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రబీలో సాగుచేయబోతున్న వరి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రీమియంను చెల్లించుకోవాలని రైతులకు సూచించారు. జమ్మలమడుగు, ఉప్పలపాడు గ్రామాల్లో సాగుచేసిన శనిగ పంటను కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త ఉమామహేశ్వరి సందర్శించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. శనగ పంటలో ఆశించిన పచ్చ పురుగు నివారణకు అసిపేట్ 1.75 గ్రామ్స్ లేదా నోవాలురాన్ లీటర్ నీటికి, వేరుకుళ్ళు తెగులు నివారణకు టెబూ కొనజల్ శీలింద్ర నాశిని మందును లీటరు నీటికి ఒక ఎం.ఎల్ చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతులు పసల్ భీమా ఈ నెల 15 లోపల చేసుకోవాలని కోరారు.

బిందు సేద్య పరికరాలు సద్వినియోగం చేసుకోండి :ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీప్రసన్న

విశాలాంధ్ర-రామసముద్రం :బిందు సేద్య పరికరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీ ప్రసన్న పేర్కొన్నారు. బుధవారం ఆమె రామసముద్రం మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చిన వివిధ కంపెనీ బిందు సేద్య పరికరాలను తనిఖీ చేశారు నేరుగా రైతులతో మాట్లాడి కంపెనీ లు పూర్తిస్థాయిలో సక్రమంగా పరికరాలు అందించాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో బిందు సేద్య పరికరాలను 90 శాతం సబ్సిడీతో అందిస్తోందని తెలిపారు ప్రతి ఒక్క రైతు పూర్తిస్థాయిలో పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు డిడి తీసిన 15 రోజులలో రైతులకు బిందు సేద్యం పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఎంఐడిసి హరి నారాయణ ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధి నరసింహులు ఆస్తా కంపెనీ ప్రతినిధి లోకేష్ పాల్గొన్నారు.

మహా దీపం సందర్భంగా పీలేరు డిపో నుండి ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర- పీలేరు :తమిళనాడు రాష్ట్రం అరుణాచలం లో మహా దీపం సందర్భంగా పీలేరు డిపో నుండి ప్రత్యేక బస్సులు నడపబడతాయని పీలేరు డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పీలేరు నుండి అరుణాచలమునకు మహా దీపం సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపబడుచున్నయని తెలిపారు.. ఎక్స్ప్రెస్ బస్సుకు రాను-పోను టికెట్ ధర 700ఈ బస్సు ఉదయం 06.00 గంటలకు పీలేరు నుండి బయలుదేరి ఉదయం 10.00 గంకు అరుణా చలమునకు చేరుకొని గిరిప్రదర్శన మొదలుపెట్టి రాత్రి 08.00 కు ముగించుకొని బస్సువద్దకు వచ్చి బస్సు ఎక్కవలెనని తెలిపారు. అరుణాచలం యందు తిరిగి పీలేరుకు బయలుదేరును. రాను-పోను టికెట్ ధర 700 మాత్రమేఅని తెలిపారు.టికెట్లు కావలసిన వారు 978678 సర్వీస్ నెంబర్కు %www.apsrtc online.in% ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. పీలేరు బస్ స్టాండ్ లో గల రిజర్వేషన్ కౌంటర్లో టికెట్స్ బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. వివరాల కొరకు సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు 9959225679,9014200628, 9440992435, 789315274 సంప్రదించాలని కోరారు.

కాజ్వేలు కొట్టకపోవడంతో రాకపోకలు అంతరాయం

విశాలాంధ్ర-సుండుపల్లె : మండలం ఆది నారాయణ రెడ్డి పించా ప్రాజెక్ట్ గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న పెంగల్ తుఫాను కారణంగా ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టుకు నీరు వస్తుంది. ఈ ప్రభావం వలన పించా ప్రాజెక్టు నిండుకుండలా మారి దిగువ భాగమున గేట్ల ద్వారా నీరు వదలడం జరిగినది ఈ కారణంగా చిన్నబిడికి, రాచపల్లి,రోడ్డు పూర్తిగా దెబ్బ తిన డంతో మట్టికట్ట కొట్టుకుపోవడం జరిగింది,ఈ రోడ్డు దెబ్బ తినడం తో మండల కేంద్రానికి వెళ్లడానికి 45 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుందని రాకపోకలు పూర్తిగా స్తంభించాయి, అలాగే రాయవరం ప్రాంతంలో మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. విషయము తెలుసుకున్న ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ డిఈ పరిశీలించారు. ఉన్న విషయము పై అధికారులకు తెలియజేస్తాను అని చెప్పడం జరిగినది త్వరగా రోడ్డు మరమ్మత్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రోడ్డు రిపేరుకు సహకరిస్తానని డిఈ హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి ఆదేశాలతోనే గుంజనకు రక్షణ గోడ పనులు చేపడతాం

అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ ఛైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి గుంజన రక్షణ గోడ సమస్యను తీసుకుపోయి పూర్తి స్థాయిలో వివరిం చాము ముఖ్యమంత్రి కూడ సానుకూలంగా స్పందించారు,వరదలు తగ్గిన తరువాత పనులు చేపడతామని అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఉదయం నరసరాంపేట, పాత జూనియర్ సివిల్ కోర్టు వెనుక వీది లో,గుంజన ప్రాంతాన్ని కూటమి నాయకులు జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భాదితులతో నరసరాంపేట భాదితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు ఎక్కువ అయితే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు సిద్దంగా ఉండాలని అదికారులను అదేశించారు.గుంజన కు రక్షణ గోడ నిర్మించి వరద ప్రమాదాలు జరగకుండా నివారిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ అబివృద్దిలో వెనుకాడమన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో అబివృద్ది పనులకు శ్రీకారం చుట్టామన్నారు.పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయన్నారు.గుంజన వలన ఎవరికి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. వీలైనంత త్వరగా రక్షణ గోడ పనులు ప్రారంబించడానికి కృషి చేస్తామన్నారు.క్షేత్రస్థాయి పరిశీలనలో మారెళ్ల రామకృష్ణ,తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి,ఎద్దల బాలచంగమ్మ, ఎస్ కె స్పోర్ట్స్ అకాడమీ మౌలా, సయ్యద్ ముహమ్మద్ జిక్రీ,మెహతాజ్ బేగం తదితరులు ఛైర్మన్ వెంట పాల్గొన్నారు.

కుక్కలతో బెడద..భయాందోళనలో ప్రజలు..పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - బ్రహ్మం గారిమఠం : మండల కేంద్రంలో కుక్కల బెడద ఎక్కువైపోయింది. ఏ వీధిలో చూసినా కుక్కలు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. స్కూల్ వెళ్లే పిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే బిక్కుబిక్కుమంటూ భయపడి పోతున్నారు.ఈ మధ్యకాలంలో సోషల్ మీడి యాలో ఏ విధంగా కుక్కలు చిన్నపిల్లలపై ఎలా దాడి చేస్తున్నాయో మనం కళ్లారా చూస్తూ ఉన్నాం. అలా మన మండల కేంద్రంలో రాకముందే గట్టి చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఈ విషయంపై మండల అధికారులు స్పందించి ఈ కుక్కల బెడదను నుంచి విద్యార్థులను, చిన్న పిల్లలను కాపాడాలని కందిమల్లాయపల్లె వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నివాస గృహం గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్లపై కుక్కలు తిరుగుతూ వాహనదారులపై దాడికి ప్రయత్నిస్తున్నాయని కుక్కల గలాటలో బైకుల మీద పడడం చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పాఠశాలకు వెళ్లాలన్నా చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. వృద్ధులపై దాడికి తెగబడుతున్నాయని రాత్రి వేళలో తిరుగుతూ కొత్త వ్యక్తుల పైన దాడి చేస్తూ గాయాలపాలు చేస్తున్నాయి.

కడప జిల్లాలో 829 మంది టీచర్లకివ్వనున్న షోకాజ్ నోటీసులు రద్దు

విశాలాంధ్ర-కడప : ఆపార్ నమోదులో నిర్లక్ష్యంగా వున్నారని కడప జిల్లాలో 829 మంది ప్రధానోపాధ్యాయులకు కడప జిల్లా డీఈఓ మీనాక్షి ఇవ్వదలచుకున్న షోకాజ్ నోటీసులను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో ఆపివేయడం జరిగింది .విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి విషయాన్ని తెలపడం జరిగింది.నోటీసులు ఇవ్వడానికి లేదని మంత్రి ఖరాఖండిగా చెప్పడం జరిగింది. ఆయన సూచనల మేరకు కమిషనర్ విజయరామరాజుతో ఎంఎల్సీ మాట్లాడటం జరిగింది. ఎంఎల్సి కడపకు వెళ్లి డీఈఓతో చర్చించడం జరిగింది.నోటీసులు ఇవ్వవద్దని,ఏదయినా ఉంటే నమోదులో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ఎంఎల్సి డీఈఓకి చెప్పడం జరిగింది.మంత్రి సూచనల మేరకు నోటీసులు ఇవ్వడం ఆపివేయాలని డీఈఓకి ఎంఎల్సి చెప్పగా ,ఆమె అంగీకరించారు వాటిని రద్దు చేస్తున్నట్లు డిఇఓ తెలిపారు. ఉపాధ్యాయులు ఎవరూ ఆందోళన చెందవద్దని, విద్యాశాఖ అధికారులకు సహకరించాలని ఎమ్మెల్సీ రామ్ గోపాల రెడ్డి ఉపాధ్యాయులను కోరారు.

3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – రాజంపేట: రాజంపేట పట్టణంలో జీఎంసి కళ్యాణ మండ పంలో గురువారం నుంచి రెండు రోజులపాటు జరిగే అన్న మయ్య జిల్లా 3 వ ఆర్ఎస్యు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆర్ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. ఆర్ఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లా డుతూ రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ ఆర్ ఎస్ యు చదువు పోరాడు సాధించు అనే నినాదంతో ఏర్పడింది రాష్ట్ర సమగ్ర అభివృద్ధి విద్యార్థి, నిరుద్యోగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తూ విద్యార్థుల మేధావుల మన్ననలు పొందుతూ ముం దుకు సాగుతుంది. ఈ నేపథ్యంలో గత విద్యా సంవత్సరం కాలంగా నిర్వహించిన పోరాటాలు సమీక్షించుకొని భవిష్య త్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుం దన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు, నిరుద్యోగులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ. ఉమ్మడి కడప జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి హరిబాబు. చరణ్ సాయి పాల్గొన్నారు.

గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర – పులివెందుల: పులివెందుల నియోజకవర్గం లింగాల మండ లం కోమన్నూ తల గ్రామములో పాలేటి గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తుల ఆరాధ్య దైవమైన గంగమ్మ దేవత ఆలయాన్ని సుమారు రూ 15 లక్షల అంచనా వ్య యంతో నిర్మించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ కందుల మండల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం ఎంతో సంతో షంగా ఉందన్నారు. దైవ కార్యక్రమాలకు తన వంతు సహ యం అందిస్తూ ఉంటానన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర– ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల లో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ మల్లి కార్జున పేర్కొన్నారు. బుధవారం కోనేటి కాల్వవీధిలో ఉన్న కాలువలో పేరుకు పోయిన చెత్తా చెదారా లను పారిశుద్ధ్య కార్మికులచే తొలగిం చారు. అలాగే ఇస్లాం పుర వీధిలో నీటి సరఫరా సమయం పెంచాలని స్థానికులు కమీషనర్‌ను కోరగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలి చ్చి సమస్యను పరిష్కరించాలని కోరా రు. అలాగే రాయల్ ఫంక్షన్ హాల్ వద్ద కాలువను కట్టెల డిపో వారు ఆక్రమించ డంతో వెంటనే తొలగించాలని ఆదేశించారు. కమీషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సుబ్బరాయుడు, ఎస్.నూర్‌బాషా పాల్గొన్నారు.

భగవద్గీత పోటీలకు అన్నమాచార్య విద్యార్థిని

విశాలాంధ్ర-నందలూరు: రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలకు మండలంలోని శ్రీ అన్నమాచార్య అకాడమీ విద్యార్థిని ఓజస్వి గంగ ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాం డెంట్ సమ్మెట శివ ప్రసాద్, డైరెక్టర్ మాడ పూరి హేమలత తెలిపారు. శివదర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గత నెల రోజులుగా వివిధ స్థాయిలలో నిర్వహిస్తున్న భగవద్గీత పోటీలలో నెగ్గుతు రాష్ట్ర స్థాయికి చేరుకున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 11న గీత జయంతి సందర్భంగా ప్రొద్దుటూరులో రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నట్లు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ సమ్మెట ఉమా మహేష్, అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు సరికాదు: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలో అపార్, విద్యార్థుల జనరల్ ప్రొఫైల్ నూరు శాతం సాధించలేదని జిల్లావ్యాప్తంగా ఎనిమిది వందల ఇరవై తొమ్మిది మంది ప్రధానోపాధ్యాయులకు షో కాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదని, ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే సురేష్ బాబు తెలిపారు. ఇటువంటి చర్యలు మంచివి కాదని కడప జిల్లా విద్యాశాఖాధికిరి చర్యలను రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా శాఖ తీవ్రంగా నిరసిస్తున్నదన్నారు. ఈ అపార్ కేవలం ప్రధానోపాధ్యాయులు కాదు పిల్లలు, తల్లిదండ్రులు, సాంకేతికతతో ముడిపడి ఉన్న అంశం. దాదాపుగా జిల్లాలో సుమారు 85% శాతం అతి తొందరలో పూర్తి చేయడం శుభ పరిణామం. మిగిలిన 15 శాతం అనేక సాంకేతిక అంశాలతో ముడిపడి ఉన్న అంశం. ఇటువంటి పరిస్థితులలో ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇలియాస్ భాష రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్ గురుకుమార్, జి.చెన్నకేశవరెడ్డి, నగర అధ్యక్షులు సాదిక్ అలి, అట్లూరు మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, జిల్లా నాయకులు తులసిధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ప్రభుత్వం

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర– ప్రొద్దుటూరు: విద్యా వ్యవస్థను తెలుగు దేశం ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి విమర్శించారు. వైఎంఆర్ కాలనీలోని పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ ప్రభు త్వం ఏర్పాటై 6నెలలు అవుతున్న విద్య పట్ల ప్రభుత్వం నిర్ల క్ష్యం వహిస్తున్నదని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం లో విద్యకు పెద్దపీట వేసిందన్నారు. అమ్మఒడి ప్రవేశపెట్టి ప్రతి పేద విద్యార్థి విద్యను అభ్యసించాలన్న ఆశయంతో తల్లుల ఖాతాలో రూ. 15వేలు జమ చేసిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను ఇచ్చిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా చదువుకునే ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పేరుతో డబ్బులిస్తామని చెప్పి పేద విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేసిందన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లిం చకపోవ డంతో కళాశాలల యాజమా న్యాలు విద్యార్థులను బయటికి పంప డంతో తల్లిదండ్రులు ఆందోళన చెంది ప్రభుత్వం ఫీజు రీయం బర్స్‌మెంట్ చెల్లించని పక్షంలో తాము ఫీజులు కడ్తామని తల్లిదండ్రులు తెలపడంతో విద్యార్థులను తరగతి గదులలోకి అనుమతించారని గుర్తు చేశారు. జగనన్నా ప్రభుత్వంలో విద్యాలయాలు దేవాలయా లుగా మార్చడం స్వర్ణయుగంలా తయారు చేస్తే తెలుగు దేవం ప్రభుత్వ హయాంలో విద్యా విధానానికి చీకటి రోజులు అలుముకున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్ రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, భాస్కర్, ఆంజనేయులు, గరిశపాటి లక్ష్మిదేవి, లావణ్య, రాజుపాళెం మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వంతో మేము సైతం స్థాపించాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సమాజంలో ఎన్నో ఇబ్బందులు పడుతూ అందరూ ఉండి అనాధలుగా మారి ఎప్పుడూ ఒకచోట తలదాచుకుంటూ అనాధలుగా మరణిం చిన వారిని మేమున్నామంటూ అంత్యక్రియలు నిర్వహిస్తున్న మేము సైతం వ్యవస్థాపకుల కానూరు అయ్యావారయ్య 11 వ బెటాలియన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ సేవ చేయాలని సంకల్పంతో పోలీస్ వృత్తిలో ఉంటూ మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి ఎంతోమంది అనాధ లకు అంత్యక్రియలు నిర్వహించారు డిసెంబర్ 5 అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ సమాజంలో ఉన్న వివిధ రకాల వృత్తులు చేస్తున్న కొంతమంది మానవతా హృదయం ఉన్నవ్యక్తులు,కలిసి 2016వ సంవత్సరము మేము సైతం సేవా సంస్థ ను స్థాపించి ఆ సంస్థ ద్వారా మసీదుల వద్ద, చర్చిల వద్ద, దేవాలయాల వద్ద,అనాధలుగా చనిపోయిన బిక్షగాళ్ళకి, రోడ్డు ప్రక్కన చనిపోయిన అనాధలకు, రైల్వే స్టేషన్లలో చనిపోయిన దిక్కులేని వారికి, అన్నీ తామై ఇప్పటివరకు 300 కు పైగా అనాధ శవాలకు అంత్యక్రియలు చేశామన్నారు. అంతేకాకుండా కడప నగరం లో ఉన్న సుమారు 10 అనాధ ఆశ్రమాలలో నిరాశ్రయు ల వసతి గృహాలలో గత ఎనిమిది సంవత్సరాల నుంచి భారీగా అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కడప రామకృష్ణ నగర్ లో ఒక నిరుపేద అనారోగ్య, ముస్లిం జంటకి స్వయంగా ఇల్లు నిర్మించి ఇచ్చామన్నా రు. ఎంతోమంది నిరుపేదలకి ఆర్థిక సహాయం అందజేశారు.కరోనా సమయంలో కష్టాలలో ఉన్న కడప నగర ప్రజలకి సుమారు కొన్ని వేల మందికి నిత్యవసర వస్తువుల కిట్లు తయారు చేసి పంపిణీ చేశామన్నారు. కడప నగరంలో ప్రజల దాహార్తి తీర్చడానికి పాత బస్టాండులో మెగా చలివేంద్రం ఏర్పాటు చేసి కొన్ని వేల మందికి ఉపయోగపడేలా చలివేంద్ర ఏర్పాటు చేశామన్నారు. నగరంలో గోవులు చనిపోయిన వాటికి కూడా అంత్యక్రియలు చేస్తున్నామని తెలిపారు, మా మేము సైతం స్వచ్ఛంద సంస్థ సేవలో వివిధ రకాల వృత్తుల వారు ఉన్నారు. ఇందులో వంకదారి రాము ఈయన కడప నగరంలో వ్యాపారస్తులు రామలోకం ఈయన సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు,గురవయ్య రిటైర్డ్ ఎంప్లాయ్, నాగేశ్వరరావు వ్యాపారం, రామరాజు స్మశానం మేనేజరు, శివరాం రియల్ ఎస్టేట్, సురేష్ షామియానా షాపు,రాజేష్ టీటీడీ జర్నలిస్టు, కిషోర్ మండి వ్యాపారం,మురళి ఎలక్ట్రీషియన్, నరసింహ అడ్వకేట్, లేపాక్షి ప్రింటింగ్ ప్రెస్ వర్క్,భాను వ్యాపారం,పుల్లయ్య డ్రైవరు,ఇలా మొత్తం 20 మంది వివిధ రకాల వృత్తుల సభ్యులు ఈ సంస్థలో పనిచేస్తున్నామని తెలిపారు.

నగరపాలక సంస్థ సిపిగా వెంకటరమణ

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్: కడప నగర పాలక సంస్థ సిటీ ప్లానింగ్ ఆఫీసర్గా వై వెంకటరమణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి లో ఏసీపీగా పనిచేస్తున్న ఈయన ప్రమో షన్ పై కడప నగరపాలక సంస్థ సిపిగా బాధ్యతలు చేపట్టారు. గతంలో కడప నగర పాలక సంస్థలో డీపీఓ గా 2013 నుండి మూడు సంవత్సరాలు టి పి ఓ గా పనిచేశారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న సిపి సూరజ్ కుమార్ గుంటూరు సిపిగా బదిలీపై వెళ్లారు.

శబరియాత్రకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని బోరెడ్డి గారిపల్లిలోని అయ్యప్ప భక్తులు శబరి యాత్రకు బయలు దేరి వెళ్లారు. బుధవారం గురుస్వామి వెంకటేష్ ఆధ్వర్యంలో 25మంది అయ్యప్ప భక్తులు ఇరుముడిలు కట్టుకొని శబరి గిరిశుని దర్శనానికి తరలి వెళ్లారు. గ్రామస్తులు అయ్యప్పలకు వీడ్కోలు పలికారు.

ప్రశాంతంగా రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు రైల్వే కేంద్రం లోని రైల్వే గ్రంథాలయం నందు రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. 391 మంది రైల్వే కార్మిక ఓటర్లు ఈ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గురు, శుక్రవారాల్లో కూడా ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు పోలింగ్ ఆఫీసర్‌గా మధుసూదన్ రావు, పోలింగ్ సూపరిండెంట్ శివలింగం, పోలింగ్ అసిస్టెంట్ గా లక్ష్మీ నారాయణలు వ్యవహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఆర్ పి ఎఫ్ ఏ ఎస్ ఐ భాస్కరరావు, స్థానిక ఎఎస్ఐ శంకర్ నాయక్, జీఆర్పి పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 17 రైల్వే జోన్లలో జరిగే ఎన్నికలలో 5 కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయి. 35 శాతం ఓట్లు వచ్చిన యూనియన్లకు గుర్తింపు లభించనుంది.